

# వివశువు 'హావిస్'

ఆదివారం సాయంత్రం. పబ్లిక్ గార్డెన్సు ఇంద్ర భవనంలా వెలిగిపోతోంది. హెల్త్ మ్యూజియం ముందున్న పచ్చికమీద ఒంటరిగా కూచున్న ప్రసాద రావు, సాయంసంధ్యాకాంతుల్లో నవనవోన్మే షంగా వెలిగిపోతున్న ప్రకృతినీ, ఆమె ప్రతి బింబాన్ని గమనిస్తూ! తనలో తాను అనుకున్నాడు "తన ఈ ఆనందాన్ని పంచుకునేవారు వుంటే?" అని మరుక్షణాన అతనికే నవ్వొచ్చింది తల వాటించి ఒక గడ్డిపరక తుంచి ముక్కలు చేస్తూ చుట్టూ చూశాడు

ప్రసాదరావులాగే ఒంటరిగా అనతిదూరంలో కూచునివున్న ఒక స్త్రీ అతనికంట పడింది జవ్వని ఆమె. . . .

అయిదు నిముషాలు ఆలోచించగా ఆమె ఎవరో గుర్తొచ్చింది ప్రసాదరావుకి ఆమె పేరు సరస్వతి. సూర్యారావుగారి యింటో వారి పుత్రుడు రాంబాబుకి చదువు చెబుతోంది అక్కడే అత డామెను చూశాడు రెండు మూడు సార్లు

ప్రసాదరావుకి ఆమె గాథ విన్నాక ఆమెతో పరిచయం చేసుకోవాలనే అభిలాష కలిగింది ఒంటరిగా ఈ మహానగరానికి వచ్చి, కేవలం స్వశక్తిపై మంచితనం ఆధారంగా, గౌరవప్రదంగా నెగ్గుకురావడం అంటే సామాన్యంకాదు అంతటి లేతవయస్సులో అంత గొప్ప బాధ్యతను వహించగల స్త్రీలను గురించి చదవటమేగాని, చూసివుండని ప్రసాదరావు ఆమెతో పరిచయం వాంఛించడంలో అబ్బురమేమీలేదు ఆ క్షణాన అతనికి ఒక నిశ్చయం కలిగింది చివాలునలేచి ఆమెదగ్గరసా వెళ్ళి, అయిదారు అడుగుల దూరంలో పచ్చికమీద కూలబడి, "క్షమించండి! మీ పేరు సరస్వతికదూ?" అన్నాడు

ఆమె నివ్వెరపోలేదు నవ్వి, "ఆనంగతే ఇందాకటినుంచి ఆలోచిస్తున్నారా?" అన్నది

ప్రసాదరావు సహజ మందహాసవదనంతో "నిజమే" అన్నాడు ఒక్కక్షణం ఇద్దరూ మౌనంగానే కూచున్నారు

"సూర్యారావుగారు మీకు బంధువులా?" అన్నది సరస్వతి ఆ తరువాత

"బీరకాయపీచు ఏదో ఉందనుకోండి అంతకన్నా మా నాన్నగారికీ వారికీవున్న స్నేహమే

(64-వ పేజీ చూడండి)

---

శ్రీయుతులు హావిస్, ఆదివిష్ణు, సింగరాజు రామచంద్రమూర్తి వీరు ముగ్గురూ 'వివశువు' అనే సంయుక్తరచన పంపారు. దానిలో మొదటిభాగమే ఇప్పుడు ప్రచురిస్తున్నాము. తరువాతి సంచికలలో శ్రీ ఆదివిష్ణు, శ్రీ సింగరాజు రామచంద్రమూర్తి వ్రాసిన భాగాలు వరుసగా ప్రచురిస్తాము. మాకు తెలిసినంత వరకూ ముగ్గురు కలిసి ఇటువంటి రచన చేసి పంపడం ఇదే మొదటిసారి. వారికి మా అభినందనలు!

ఫోను నెం. 333 గ్రాము : సౌండు

మా ఖాతాదారులకు, అభిమానులకు దీపావళి శుభాకాంక్షలు!

# ఫిలిప్సు రేడియో



ధర రు. 551/- ధర రు. 308/-

తూర్పు గోదావరి జిల్లాకు ఆథరైజుడు డీలర్సు :

నేషనల్ సౌండు ఇంజనీరింగు వర్క్సు,

మెయిన్ రోడ్డు, కాకినాడ.

బ్రాంచి : రాజమండ్రి

ఆంధ్రా కాఫీ రకములు

గోల్డెన్ బ్లెండు హోటల్సు బ్లెండు
పాప్యులర్ బ్లెండు టేబుల్ కాఫీ

ప్రశస్తమైన కాఫీ పౌడరు.

అద్భుతమైన రుచికి, సువాసనకు, ఆంధ్రా కాఫీ పౌడరు.




ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ.

హెడ్డాఫీసు :- గుంటూరు - 2.
బ్రాంచీలు:- పట్నంబజారు, బ్రాడీపేట (గుంటూరు)
బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట & హైద్రాబాద్ -20.

# వివశువు

(8-వ పేజీ తరువాయి)

ఎక్కువ. అమాటకొస్తే మా రెండు కుటుంబాలకీ చాలా సాన్నిహిత్యంవుంది."

"అయితే ఇది మీ స్వంతవూరేనన్నమాట?"

"కాదు. విజయవాడ. సూర్యారావుగారు మా నాన్నగారు అక్కడే చదువుకున్నారు. మా నాన్నగారు ఇంటర్‌తో ఆగిపోయారు. ఈయన లాయరై ఇక్కడి కొచ్చారు."

"మీ రిక్కడ ఏదయినా ఉద్యోగం చేస్తున్నారా?"

"స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్!"

"బావుంది. రోజూ చాంద్రాయణం చేయాలన్న మాట?" అన్నదామె నవ్వి

"దాదాపు"

సరస్వతి ఒక్కక్షణం ఆగి, "మీరు ప్రతి ఆది వారం ఇక్కడికి వస్తారా?" అన్నది.

"ఆ. ఏం?"

"నాకు ఈ గార్డెన్సంటే ఎంతో యిష్టం. మీకూ అంతేనా కాదా, అని."

"అయితే మీ నిర్ణయం పొరపాటే. దీనిమీద ప్రేమతోకాదు వస్తూంట. గతిలేక"

"అదేం?"

"అంతేకదా? మరోచోటికి పోవాలంటే జేబులు ఖాళీచేసుకోవాలి."

"అయితే మీకు సదభిప్రాయం లేదన్నమాట?"

"ఎలావుంటుంది చెప్పండి? చేతులారా పొర్కా అండల్లు, పోరులూ, పాలకులూ కూడా పాడు చేస్తున్నారు ఇక్కడ అంతా బంగారుబయలు కాబట్టి బావుంది. అలా ఆ సరోవరం పక్కకి పొండి. ముక్కులు బద్దలయిపోతాయి."

"నిజమే మరి" అన్నది సరస్వతి.

"మీరు సుల్తాన్‌బజార్‌లో వుంటున్నారా?" అన్నాడు ప్రసాదరావు.

"ఊఁ"

తన సంగతి అడక్కపోయినా, "నేను హిమాయత్‌నగర్‌లో వుంటున్నాను" అన్నాడు ప్రసాదరావు

"అలాగా?"

"మీ కీ ఊళ్లో ఎవరయినా స్నేహితులున్నారా?"

"సువర్చలా రాంబాబూ తప్ప మరెవ్వరూ లేరు."

ప్రసాదరావు నవ్వి, "మంచి స్నేహితులే!" అన్నాడు.

"నిజం కూడా అంతే. ఇద్దరూ అమాయకులు. నిష్కల్మషహృదయులు. అభిమానించడమేగాని అభిశంసించడం ఎరగరనిపిస్తుంది."

"రాంబాబు కుర్రవాడు. సువర్చల మీ రను కున్నంత అమాయకురాలు కాదు."

సరస్వతి · అతనిమాటల్ని గురించి ఒక్క క్షణం ఆలోచించి ఆపేసింది.

"తీరికవేళల్లో ఏం చేస్తుంటారు?" అన్నాడు ప్రసాదరావు.

"రాత్రి ఎనిమిదిగంటల తరువాత తీరిక. ఏవయినా పుస్తకాలు చదువుకుంటాను. సూర్యారావుగారింట్లో లైబ్రరీ వుందికదా?"

"సాహిత్యప్రియులన్నమాట?"

"కొద్దిగా"

"అయితే మధుమూర్తి రచనలేవన్నా చది వారా?"

"అయ్యో! చదవకేం? ఆయన నా అభిమాన రచయిత"

"ఎలావుంటాయి?"

"చాలా సున్నితంగా వుంటాయి—అక్కడక్కడ కొన్ని అతిలోకత్వం కనిపించినా"

"అతను నా మిత్రుడు" అన్నాడు ప్రసాద రావు కొంచెం గర్వంగా.

"అలాగా?"

సంభాషణలో కొత్తరకం సంగతి పసిగట్టాడు ప్రసాదరావు. ఆమె జవాబులే అందుకు కారణం. అవి ఎంత సూటిగా స్వచ్ఛంగా వున్నాయో అంత నిగూఢంగా కూడా వున్నాయి. ఒక పరిధిని ఏర్పరుచుకుని దానిని అధిగమించకుండా వాక్కును బంధిస్తోందామె. అది ఆడవాళ్ళకు సహజమేమో? అనుకున్నాడతను. అందుకే, ఆ తరువాత కొన్ని క్షణాలదాకా సంభాషణ కొనసాగలేదు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" అన్నది సరస్వతి అటెటో చూస్తున్న ప్రసాదరావుతో.

ప్రసాదరావు సందర్భోచితంగా "అక్కడ ఆ ముసలాడికీ, కుర్రాడికీ జరుగుతోన్న వివాదం చూశారా?" అన్నాడు.

"ఏమిటో?"

"ఆ కుర్రాడు గులాబిపువ్వు కాబోలు కోశాడు. ఆ ముసలాడు పోట్లాడుతున్నాడు"

"అంతా గమనించారన్నమాట?" అన్నది సరస్వతి నవ్వుతూ.

"అలవాటయిపోయింది" అని, "గులాబి పువ్వును చూసినప్పుడల్లా నాకు ఒక సందేహం కలుగుతూం టుంది. అంత అందమయిన పువ్వుకి భగవంతుడు ముళ్ళు ఎందుకు పెట్టాడంటారు?" అన్నాడు ప్రసాదరావు.

"గొప్ప ధర్మ సందేహమే!....... అనుభూతికీ అనుభవానికీగల సరిహద్దును నివరించటానికేమో?"

"అనుభూతి కలిగినప్పుడు అనుభవం కావా లనిపించదంటారా?"

"అందుకుతగ్గ అధికారంవుంటే ముళ్ళు తప్పుకుంటాయేమో?"

"ఎలాంటి అధికారం?"

"మానసికంగా. నిశ్చలమయిన అంతరంగం కలిగివున్నాడా లేదా అన్నదే మనిషి గొప్పదనానికి గీటురాయి. భగవంతుడి ప్రతాను అదే. అలాంటి అంతరంగం ఎప్పుడూ అపజయం పొందదు."

"పొందితే?"

"కలిధర్మం అనుకోవాలి" నవ్వేసిందామె.

తానుకూడా నవ్వి, "సంభాషణ కథల్లోలాగా సాగింది" అన్నాడు ప్రసాదరావు.

"మీ [illegible]మూర్తిగారి కథలనిండా అంతేగా?"

చీ[illegible]తోంది అప్పటిదాకా ఉషారుగా కబు[illegible] [illegible]కుంటూ చూస్తున్న జంటలూ, గుంపులూ [illegible] [illegible]క్కకు బయలుదేరసాగారు గూళ్ళకుజేరే [illegible] [illegible] ప్రసాదరావు గడియారం చూసు కు[illegible] [illegible]ంది వెళదామా?" అన్నాడు.

"పదండి" అన్నది సరస్వతి లేస్తూ.

ఇద్దరూ రోడ్‌మీదికి వచ్చారు. మౌనంగానే నడవసాగేరు. ఒకర్ని గురించిన ఆలోచన మరొకర్ని ఆక్రమించుకుంది—అప్రయత్నంగా. ఆమెను ప్రసాదరావు గమనించినట్లే సరస్వతికూడా అతన్ని గమనిస్తూనేవుంది. ఎల్లప్పుడూ చిరునవ్వుతో వెలిగే అతని వదనమూ, ఠీకీగా, తమాషాగావుండే అతని విగ్రహమూ ఆమెకు తమాషా అయిన అనుభూతిని కలిగించేవి. ఇవాళ అతను మాటాడిన తీరూ, అతని హావభావాలూ అందుకు దోహదం చేశాయి. అతన్ని గురించి సువర్చల ఒకసారి అన్నది "చాలా మంచివాడు" అని. అది నిజమయినా, కాకపోయినా బిడియస్తుడూ, తెలివిగలవాడూ అనుకుందామె.

గన్ ఫౌండ్రీ రోడ్ వచ్చాక ఆగి, "మరి నాకు సెలవా?" అన్నాడు ప్రసాదరావు.

చేతులు జోడించింది సరస్వతి.

సరికొత్త
శీర్షిక
63వ పేజీలో

"వీలయితే రేపు సాయంత్రం సూర్యారావుగారింట్లో కలుద్దాం."

"అలాగే"

"సెలవు"

"సెలవు"

రూముకి చేరుకున్నదాకా ప్రసాదరావు సరస్వతినిగురించే ఆలోచించాడు. ఆ రోజుతో సరస్వతి యందు అతనికున్న సద్భావం, గౌరవం ధ్రువపడ్డాయి. ఆమెపరిచయం వృద్ధిచేసుకోవాలి. అవును. కొందరు మనుషులు వాళ్ళ అమాయకత్వం మూలాన ఆత్మీయులవుతారు. మరికొందరు వారికి వున్న ప్రేమవల్ల దగ్గరవుతారు. సరస్వతిలాంటివాళ్ళు ఉన్నతమయిన తమ గంభీర హృదయం వలన స్నేహ పాత్రులవుతారు. అలాంటి స్నేహం జీవితాన్ని సరిదిద్దుతుందేమో!

ప్రసాదరావు తిరిగి ఆ మరునాడు సరస్వతిని చూడా లని సూర్యారావుగారింటికి వెళ్ళాడు. ఆ సమయాన సువర్చల, సుశీలాదేవి మధ్య హాల్లో కూచుని వున్నారు. అతన్ని చూడంగానే "దారితప్పి వచ్చినట్లున్నావే?" అన్నది సువర్చల. ప్రసాదరావునవ్వి కుర్చీలో కూచున్నాడు.

"ఎలా వుందయ్యా ఉద్యోగం?" అన్నది సుశీలాదేవి.

"మామూలే!...... బాబాయిగారు ఇంట్లో లేరా?" అన్నాడు ప్రసాదరావు అన్ని వేపులా క్రీగంట అవలోకగా పరిశీలిస్తూ. అతనికి కావలసింది ఎక్కడా కనపడటంలేదు.

"రాంబాబును తీసుకుని బజారెళ్ళారు. రేపు వాడి పుట్టిన రోజుగా? ఏవో కొనుక్కొస్తార్ట"

ప్రసాదరావు సందేహం తీరిపోయింది అయినా ఆశపోక, "అయితే వాడి కివాళ పుట్టిన్రోజు అన్నమాట?" అన్నాడు సహజ మందహాసంతో.

"ఆ! సరస్వతితో నిన్ననే చెప్పేశాను" అన్నది సుశీలాదేవి.

ఆమాట అతనిలో ఆసక్తి రేకెత్తించింది. నిన్నటి వీడ్కోలు గుర్తు తెచ్చింది.

"ఏమిటి ఆలోచిస్తున్నావు?" అన్నది సువర్చల.

"ఏంలేదు.......అవునుగాని పిన్నీ! వాడి పుట్టిన రోజుకి నన్ను పిలవకుండా ఊరుకుందామనుకుంటున్నారన్నమాట?" అన్నాడు అతను కుహనా విభ్రాంతంగా.

"ఆహా" కొంటెగా అన్నది సువర్చల.

"నిన్నెవరూ అడగలేదు లేవోయ్!"

"నీతో చెప్పలేదులేవోయ్!"

సుశీలాదేవి నవ్వుకుని "ఊరుకోండర్రా మీ యిల్లు బంగారంగానూ! ..... అయినా ఈఅదిరిపాటు ఎన్నాళ్ళులే? ఆయనగారి కొక రాణీగారూ ఈవిడగారి కొక రాజాగారూ వచ్చిందాకానే" అన్నది.

"రాజాగారంటే గుర్తొచ్చింది. రాజేంద్ర ఎప్పుడొస్తాడమ్మా?" అన్నాడు ప్రసాదరావు.

ఆపేరు వినంగానే సువర్చల ముఖం సిగ్గుతో ఎర్రనైంది.

"వస్తాడు. ఇంకో నెలరోజుల్లో. ఫారిన్ వెళ్ళిన వాడుకదా? వచ్చాక ఏమంటాడో? ఈ పల్లెటూరిది నాకు వద్దంటాడో, పరవాలేదు చేసుకుంటానంటాడో?"

"హైదరాబాదు మహానగరం పల్లెటూరా?"

"లండన్‌లోనూ, పారిస్‌లోనూ తిరిగినవాడిని అడిగితే అలాగే అంటాడు."

"రాజేంద్ర అలాంటివాడు కాదులెండి" అంటూ ఆమె ముఖంలోకి చూశాడు ప్రసాదరావు. ఆమె పెదిమలచివర వెలుగుతూన్న సన్నటి నవ్వు ఆమె ఇందాక మాట్లాడిందంతా సువర్చలను ఉడికించటానికేనన్న సంగతి పట్టి ఇచ్చింది.

"అంతేలే! అయినా అతన్ని రానీ! ఫిర్యాదుచేసి ఈవిడగారి తిక్క వొదలగొట్టిస్తాను"

"పోనోస్!" అంది సువర్చల కోపంగా.

సుశీలాదేవి ప్రసాదరావు కులాసాగా నవ్వుకున్నారు.

ఆతరువాత మరికొంతసేపు మాట్లాడి రూముకి తిరిగి వచ్చాడు ప్రసాదరావు. అతనిలో సుశీలాదేవి మాటలవల్ల రేకెత్తిన అనుమానం— సరస్వతిగురించి — తిరిగి రూపం ధరించింది. సరస్వతి నిన్నటిరోజున అలా ఎందుకు

అన్నట్టు? ఆమెకు తన పరిచయం వాంఛనీయం కాదా? లేక తనకున్న ఆత్రుత ఆమెకు లేదా?

ప్రసాదరావులో ఒకరకమయిన పట్టుదల మొలకెత్తింది. అందులో సరస్వతిమీద కించిత్తుగా కలిగిన కోపపు పాలు కూడా వుంది. ఇంతటి స్వల్ప విషయానికి ఆమె అబద్ధం ఆడవలసిన అవసరం లేదు. ఎలాగయినా ఆమెను తిరిగి కలుసుకోవాలి. ఆమె అంతర్యం తెలుసుకోవాలి. కాని ఎలా?

ఎలాగో అతనికి తట్టలేదు. అయితేనేం? అత నికి ధైర్యం వున్నది. మాటలమధ్యలో ఆమె దొరికిపోదా?

రేపు!

అవును. రేపు రాంబాబు పుట్టినరోజు. ఆమె రాక తప్పదు. తానూ వెళతాడు.

* * *

సరస్వతి ఇంటికి తిరిగివొచ్చి స్నానంచేసి బట్టలు మార్చుకున్నది. రాంబాబుకోసం కొన్న బహుమతిని తీసుకుని బయటకువచ్చి తాళంవేసింది. మేడ మీదనుంచి అది గమనించిన యజమానురాలు "అల స్యంగా వస్తావామ్మా?" అన్నది.

"అవును పిన్నీ!"

"అయితే తిరిగిరాంగానే మేడమీదికి వచ్చెయ్యి. నీకోసం ఎదురుచూస్తుంటాము."

"అలాగే" అంటూ నవ్వుకుంటూ సరస్వతి వీధి లోకి వచ్చింది.

పావుగంటలో రిక్షా సూర్యారావుగారియింటి ముందు ఆగింది. కిరాయి చెల్లించి లోపలకు వచ్చిన సరస్వతి హాల్లో అతిథులంతా సమావేశమయి వుండటం గమనించింది. అవతలివారగా కూచుని వున్నాడు ప్రసాదరావు. ఆమెను చూడంగానే సువ ర్చల గబగబా వచ్చి "రండి టీచరుగారూ! మీకోసం అరగంటనించీ ఎదురు చూస్తున్నాను" అన్నది లాక్కుపోతూ.

"అదేమిటి? నేను టైముకే వచ్చానుగా?" అన్నది సరస్వతి.

"నాకు అదేం తెలియదు. గత అరగంటలోనూ బాబిగాడూ, ఈ ప్రసాదరావూ నీసంగతి కనీసం అయిదులక్షల సార్లయినా అడిగివుంటారు" అన్నది సువర్చల సహజధోరణిలో.

"ఎందుకుట?" అన్నది సరస్వతి నవ్వుతూ.

"ఏమో! ఆయన్నే అడగండి. అయ్యా ప్రసా దయ్యా ఇలారా?" అన్నది సువర్చల.

ప్రసాదరావు వొచ్చాడు. సువర్చల వారిద్దరికీ పరిచయంచేయబోతూండగా వారించి "నాకు తెలుసులే!" అన్నది సరస్వతి.

"అయితే మాట్లాడుకుంటూ వుండండి. ఇప్పుడే వస్తాను" అంటూ, పిచికలా దూసు కుంది సువర్చల.

"మీరు విన్న వస్తారనుకున్నాను" అన్నాడు ప్రసాదరావు ఆ తరువాత.

"సారీ! మొన్న ఈ సంగతి గుర్తులేక అలా అన్నాను. అంతకన్నా ఏంలేదు" అన్నది సరస్వతి.

"పోనీలెండి ..... శిష్యపరమాణువుకోసం ఏం తెచ్చారు?"

"అంత గొప్ప బహుమతికాదు. అయితే వాడికీ చాలమందికీ కూడా అవసరముయింది"

# విపశువు

"చూడనివ్వరా?"

"దానికేం? చూడండి."

'పాకెట్' అందుకుని విప్పాడు ప్రసాదరావు. అందమయిన వాణీ విగ్రహం అది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ జీవాన్ని సంతరించుకుంది.

"సరస్వతి ఇంత అందంగా వుంటుందని నా కింతవరకూ తెలియదు సుమండీ" అన్నాడు ప్రసాదరావు బొమ్మవంక తదేకంగా చూస్తూ.

ఆమె తుళ్ళిపడింది.

ప్రసాదరావు తలెత్తి, "నిజంగానే" అన్నాడు మొక్కవోని మందహాసంతో.

సరస్వతి నవ్వు తెచ్చుకుని, అతని చేతిలోంచి బొమ్మ అందుకుంది. పాకెట్ కట్టేసి, "లోప లకు వెళ్ళొస్తాను ఒకసారి" అన్నది.

ప్రా:-ఏమోయ్, ఈ పిక్చరు యెన్నాళ్ళాడినా లాభం లేనట్టుంది. పైగా చేతిది కూడా తగులు కొంటోంది. ఏం చేయడం?

స్నే:-దానికేముంది? రాబోయే సినిమాకి ముందుగా ఇప్పటినుంచీ "పెద్దలకు మాత్రమే. పిల్లలు, అవివాహితులు రాకూడదు." అని ప్రకటన వేయించెయ్. అంతే. దీనికి రెట్టింపు లాభం వచ్చేస్తుంది.

యనమండ్ర కృష్ణమూర్తి (విశాఖపట్నం)

"పదండి. నేనూ వస్తాను. ఈ పెద్దల్తో చిరాకుపుడుతోంది" అన్నాడు ప్రసాదరావు

ఇద్దరూ లోపలి గదిలోకి వచ్చారు. తల్లిని చుట్టేసుకుని మారాంచేస్తున్న రాంబాబు మాష్ట రమ్మగార్ని చూడంగానే బుద్ధిమంతుడల్లే ఇవతలి కొచ్చి, "నమస్తే" అన్నాడు. సరస్వతి ప్రేమగా వాడిని దగ్గరకు తీసుకుని, "నీకోసం మంచి బహు మతి తెచ్చాను బాబూ!" అన్నది.

"ఏది?" అన్నాడు వాడు ఆత్రంగా.

సరస్వతి పాకెట్ విప్పి, విగ్రహం వాడిచేతికిచ్చి, "చూశావా? చదువుల తల్లి బొమ్మ. రోజూ ఆమెకు దణ్ణంపెట్టి, శ్రద్ధగా చదువుకోవాలి" అన్నది.

"హో!" అని విగ్రహాన్ని అంతలేసి కళ్ళతో చూస్తూ, తల్లిదగ్గరకు పరుగెత్తాడు వాడు. సుశీలాదేవి విగ్రహం అందుకుని, "అలా తీసు కుని వూరుకోవడమేనా? టీచరుగారికి నమ స్కారం చెయ్యొద్దూ?" అన్నది మందలింపుగా. వాడు బిక్కమొహంపెట్టి, మరుక్షణాన పర్గు కుని సరస్వతి దగ్గరకొచ్చి, రెండుచేతులెత్తి నా నమస్కారంచేశాడు. సరస్వతి వాడిని దగ్గరకు తీసుకుని, "అలా వుండాలి మంచి అబ్బాయంటే" అన్నది.

సువర్చల హడావుడిగా లోపలికి వచ్చి, "అక్కడ అంతా రెడీగావుంటే, మీ రిద్దరూ ఇక్కడ కబుర్లు చెబుతూ కూచున్నారా? పదండి" అని తల్లి చేతిలో బొమ్మచూసి, "ఇదెక్కడిదమ్మా?" అన్నది.

"సరస్వతి యిచ్చింది వాడికి."

సువర్చల హడావుడి ఎగిరి చక్కాపోయింది. "చాలా అందంగా వుంది. ఎక్కడ కొన్నారు?" అన్నది సంబరంగా.

"చూడు సువర్చలా! అది దేవత విగ్రహం. అందులో చూడాల్సింది పవిత్రతగాని, అందం కాదు. అందం సంగతి అనవసరం కూడా" అన్నది సరస్వతి.

సువర్చల ఒక్కక్షణం ఆమె వంకా, యితరుల వంకా అయోమయంగా చూసి, "ఏమిటోలే" అని, "పదండి పోదాం" అన్నది బొమ్మ తల్లికిచ్చేస్తూ. ముగ్గురూ రాంబాబుతో సహా హాల్లోకి వచ్చారు.

టీ పార్టీ ఆ తరువాత కబుర్లపార్టీ అయ్యే సరికి ఏడు దాటింది. సరస్వతి ఆ కుటుంబం దగ్గర సెలవు తీసుకుని ఇంటికని బయలు దేరింది. రోడ్డుమీదికి వచ్చేసరికి ప్రసాదరావు కనబడ్డాడు.

"మీరింకా వెళ్ళలేదూ?" అన్నదామె నవ్వు ముఖంతో.

లేదు. నాకూ కాస్త సుల్తాన్‌బజార్‌తో పనుంది. కలిసి వెళ్ళొచ్చు కదాని ఆగాను" అన్నాడు ప్రసాద రావు.

ఇద్దరూ కొంతదూరం మౌనంగా నడిచారు.

"మీకు నామీద కాస్త కోపం వచ్చి వుంటుంది" అన్నది సరస్వతి.

"నాకా? దేనికి?"

"మొన్న అబద్ధం చెప్పానని"

"పొరపాటున అన్నా నన్నారుగా?"

"నమ్మారన్నమాట?"

"నమ్మక?"

"అదికాదులెండి. నేను మరోలా అనుకున్నాను."

రెండు చౌరస్తాలు దాటాక దీపక్‌మహల్ వచ్చింది. అది దాటి ఒక అర ఫర్లాంగు నడిచాక, "ఆ కనపడేనందులోనే మా యిల్లు" అన్నది సర స్వతి.

"అలాగా?"

"మా ఇంటి యజమానురాలు చాలా మంచిది లెండి. పేరుకు తగ్గట్టు అన్నపూర్ణమ్మే. వారానికి కనీసం మూడురోజులయినా ఆమె చేతి వంట తినక తప్పదు. ఏమాత్రం ఆలస్యమయినా నన్ను పొయ్యి వెలిగించనివ్వదు."

"అదృష్టవంతులు. మా యింటి యజమాను రాలు అందుకు పూర్తిగా వ్యతిరేకం"

"తాను ఆలస్యంగావచ్చి మిమ్మల్ని వంటచెయ్య మంటుందా?"

మనస్ఫూర్తిగా నవ్వేశాడు ప్రసాదరావు. ఆ తరువాత "మరీ అంత ఘోరంకాదులెండి గాని— మొదటి ఆట సినిమాకు వెళ్లానంటే ఆ రోజున

కొంపలో ఉన్న పిల్లలూ, పిలకలూ కొనగార్లాలు తిన్నాయున్నమాటే?" అన్నాడు.

"ఇల్లేచ్చింది. పెలా మరి?" అన్నది సరస్వతి.

"వస్తాను"

సరస్వతి ఇంట్లోకి వచ్చింది. అన్నపూర్ణమ్మ గారి ఆప్యాయతా పూరితమయిన భోజనం వేళకు తవాటాలోకి వచ్చింది. బిల్లలు సూర్యకుని పుస్తకం అందుకుని మంచంమీద వాలింది. పేజీలు తిప్పుతున్నా, మనసు దానిపై లగ్నం కాకుండా పోసాగింది.

అతను......అతనే గుర్తుకు రాసాగాడు.

సరస్వతి గుండెలు గుబ గుబ లాడాయి. ప్రసాద రావుతో సాన్నిహిత్యం రెండు రోజుల క్రితం కలిగింది. అందువల్లనే నేమో అంతకుపూర్వం జరగనివిధంగా ఈనాడు అతన్ని గురించిన ఆలోచనలు ఈనాడు ముసురుకుంటున్నాయి. ఏదో అర్థంకాని కారణం తనను అతనికి దూరంగా వుండమని చెబుతోంది. అతని అమాయకత్వంమీద, మంచితనంమీద, తెలివి తేటలమీద, సంస్కారం మీద తనకు దురభిప్రాయాలేమీ లేవు. అయినా అలా అనిపిస్తోంది మరి!

ఏమయినా ప్రసాదరావు స్నేహం తనకు తప్పదు. దిక్కూ, మొక్కూ లేకుండా ఈ మహానగరానికి వచ్చిపడినవేళ కేవలం అభిమానంతో, దయతో ఆగంతకురాలయిన తనను చారదీసి, ఆదరించినవాడు సూర్యారావుగారు. ఆయనకు, ఆయన కుటుంబానికీ అత్యంత సన్నిహితుడు అతను. సువర్చలకూ, సుశీలాదేవికి ఆతడంటే వల్లమాలిన అభిమానం. అందువలన అతని స్నేహం వదిలించుకోవటం తనకు తేలికకాదు. ఒకవేళ అలాంటి ప్రయత్నమే తాను చేస్తే అవాంఛనీయమయిన పరిణామాలు కలుగగల ప్రమాదం వుంది. తాను చేయ గలిగిందీ చేయవలసిందీ ఒకటే. తన లక్ష్యాన్నీ, పరిధినీ విస్మరించకుండా ఈ స్నేహాన్ని కొనసాగించటమే.

ఆలోచనల్లో అలిసిపోయివున్న తరుణంలో సరస్వతికి బయటనుంచి యజమానురాలి కేక వినిపించింది. "మేడమీదికి వెళ్తున్నాను. రా!" అని. ఆ ఇంట్లో అన్ని కాపరాలవాళ్ళూ రెండవ అంతస్తు వయినవున్న డాబాలో పడుకుంటారు. సరస్వతి పక్క తీసుకుని అక్కడకు వెళ్ళింది.

* * *

వారం రోజులు గడిచాయి. ఈ వారం రోజుల్లోనూ ఏ రెండుసార్లో కలుసుకున్నాడు ప్రసాదరావు సరస్వతిని. ఆ రెండు సార్లూ సరస్వతి మామూలుగా నవ్వుతూనే మాట్లాడింది. కొత్త రకమయిన అనుభవంగా తయారయిందిది ప్రసాదరావుకి.

అవును మరి!

ప్రసాదరావుకి కథలూ, నవలలూ చదివే పిచ్చి వున్నా, వాటితాలూకు నీడలు జీవితంలో చూసుకోగల తెలివితేటలు, ఊహ లేవు. ఆమాట కొస్తే ఇష్టం కూడా లేదేమో? అదే వుండివుంటే, అతనికి చాలా ఆనందకరమయిన, ఆశించదగిన అంశం గోచరించేది.

అయితే అంతకుమించి ప్రసాదరావు మనసుని ఆక్రమించుకున్న సన్నివేశం మరొకటి వుంది. అది ఆనాటి సరస్వతివిగ్రహ విమర్శ. ఆనాడు తాను అన్నది కేవలం ఆలోచితం. మనుద్దేశపూరితం. అయితే సరస్వతి వేరుగా భావించుకున్నదనీ అందుకామె కోపగించుకున్నదనీ కూడా అతడు గ్రహించాడు. అందువల్ల ఆ అపోహను తొలగించవలసిన బాధ్యత తనమీద వున్నది. కాని ఎలా?

ఆనాడు ప్రసాదరావు తిరిగి సూర్యారావుగారి యింటికి వెళ్లాడు. డాబామీద కూచుని ఒంటరిగా ఏదో చదువుకుంటోంది సువర్చల. ప్రసాదరావును చూడంగానే "రండి మాస్టారూ! అలా షేక్స్పియర్ మొహం పెకారేం?" అన్నది పరిహాసంగా. అతను నవ్వి కూచున్నాడు.

ఒక్కక్షణం ఆగి, "చాలా రోజుల్నించి చూస్తున్నాను. ఎందుకలా దిగాలుగా వుంటున్నావు ప్రసాదం?" అన్నది సువర్చల ఆర్ద్రంగా.

"లేదే?" అన్నాడు ప్రసాదరావు అమాయకంగా.

పట్నాన్ని చూడాలన్న కోరిక తో వచ్చిన ఒక పల్లెటూరి ఆసామీ ఒక టాక్సీలో కూర్చున్నాడు. డ్రైవర ప్పుడప్పుడూ చేయి బయట పెట్టి సైడు చూపెడు తుండటం గమనించిన ఆసామీ, డ్రైవరుతో యిలా అన్నాడు:

"ఇదిగో చూడు! నీ చేయి లోపలనే పెట్టుకో! వర్షమొస్తే నేను చెప్తానులే!"

మాదన నిత్యానందము (పుదిపట్ల)

"అబద్ధాలాడకు.......ఎవరితోనయినా తగాదా వచ్చావా?"

అతను నిట్టూర్చి, "అదేకాదుగాని, అటువంటిదే" అన్నాడు శుష్కహాసంతో.

"ఏమిటో?"

ప్రసాదరావు జవాబు చెప్పలేదు.

"రహస్యమా? చెప్పకూడదా?"

"సమయం వచ్చినప్పుడు చెబుతానుగాని...... మీ సరస్వతిగా రివాళ రాలేదల్లేవుందే?"

"ట్యూషనువేళ పొద్దున్నకి మార్చుకుం దావిడ"

"ఎందుకని?"

"ఏమో?"

ప్రసాదరావు తరువాత ప్రశ్న వెయ్యటానికి కొంత వ్యవధి తీసుకున్నాడు. ఆ తరువాత "ఒక్క సంగతి అడుగుతాను చెబుతావా సువర్చలా?" అన్నాడు.

"అడుగు" అందామె చిత్రంగా ఫీలయి.

"సరస్వతిదేవిని గురించి మీ అభిప్రాయం ఏమిటి? ఆమె కథ ఏది?"

"ఎందుకు?"

"నే నడిగింది జవాబు"

"చాలా మంచిది. ఏ విషయమూ అతిగా పట్టించుకోదు. సాధ్యమయినంతవరకూ అందరికీ అన్నింటికీ దూరంగా ఉంటుంది."

"ఏవూరో?"

"గుంటూరని కాబోలు చెప్పింది"

"తల్లి దండ్రీ వున్నారా?"

"ఉన్నారనుకుంటాను"

"నీకు తెలియదా?"

"నేను ఆ వివరాలేమీ అడగలేదు ప్రసాదం! నాన్నగారికి అలాంటివి కిట్టవని నీకూ తెలుసుగా? రాంబాబుమూలాన యాదృచ్ఛికంగా గార్డెన్సులో కలిసింది. నాన్నగారు జాలి పడ్డారు. చేర దీశారు. ఆ తరువాత ఆ ఉద్యోగమూ రాంబాబుకి ట్యూషనూ కుదిర్చారు. తదుపరి ఆమె గతజీవితాన్ని గురించి అడగవలసిన అవసరం కనపడలేదు. నాకు తెలిసినంతవరకూ ఆమె మనసులో ఏదో బాధ గూడు కట్టుకువుందని, అందుకే అందరికీ దూరంగా వుండాలని చూస్తోందనీ అనిపిస్తోంది. అయితే అది బయటపడనిచ్చేటంత బేలకూడా కాదు ఆమె. పయిగా ఆమె కించిత్ గర్విష్ఠి కూడా అని నా అనుమానం. అందుమూలాన ఎంత 'క్లోజ్'గా మాట్లాడుకున్నా ఆమెగతం తెలుసుకోవాలనే ఆసక్తి కలగలేదు. కలిగినా అంతరించిపోయింది. అయినా నీ కెందుకు ఈ వివరాలన్నీ?"

"కాలక్షేపానికి" అన్నా డతను తేలిగ్గా నవ్వెయ్యడానికి ప్రయత్నిస్తూ.

సువర్చల అతడివంక సూటిగా చూసి "నువ్వు ఏదో దాస్తున్నావ్ కదూ?" అన్నది.

"నేనా?" అన్నా డతను కంగారును సాధ్యమయినంతవరకూ అణుచుకుని.

"ఊఁ!.......సరస్వతి నీతో పోట్లాడిందా?"

"నాతోనా? ఎందుకు పోట్లాడుతుంది?"

సువర్చల చిరునవ్వుతో "చూడు ప్రసాదం! ఇలాంటి విషయాలు మనసులో దాచుకుని కుమిలి పందువల్ల ప్రయోజనంలేదు. వుండదు. మొగవాడివి. సంపాయించుకుంటున్నవాడివి. నీకే ఇంత బెరుకయితే ఎలా? అసలయినా ఎందుకు భయపడాలి? నీ కోరికలో అనుచితమయిందేమీ లేదే?

"కోరికా?"

"అమాయకత్వం నటించకు. నువ్వు సరస్వతిని ప్రేమించడంలేదూ?"

నిర్ఘాంతపోయాడు ప్రసాదరావు. కొన్ని క్షణాల తరువాత క్రమంగా అతని మనసులోకి చైతన్యం రాసాగింది. ఆ చైతన్యంతోటే గత కొన్ని దినాలుగా అతనిలో అల్లిబిల్లిగా అల్లుకుపోయిన ప్రశ్నల, సందేహాల తాలూకు పరిపూర్ణరూపం దృగ్గోచరమవసాగింది. అవును! తన మనసులో వున్నది ఆమెయందు ప్రేమే. అది మరేదో అనుకుని తా నిన్నాళ్ళూ ఆత్మవంచన చేసుకున్నాడు. ఈనాడు ఆ తెర తొలగిపోయింది. నిజరూపం బోధపడింది.

## ఎ. ఎం. ఐ. ఇ.

### సెక్షన్ ఎ. బి. పరీక్షలు

సెంట్రల్ గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రీ పరీక్షకు సమానముగా రికగ్నయిజు చేయబడిన ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి బి. ఇ. ప్యాస్ అయిన వారితో సమానముగా ఉద్యోగము లిచ్చుచున్నారు. ఈ పరీక్షలకు 1955 సం॥రం నుండి గొప్ప విద్యార్హతలుగల్గి అనుభవజ్ఞులైన ఇరవై మంది ఇంజనీర్లు, ప్రొఫెసర్లచే, ఎప్రెంటిస్, సర్వే, వర్క్షాప్, లేబరేటరీ ప్రాక్టికల్ ట్రైనింగ్‌తో సహా శ్రేష్టమైన శిక్షణ యివ్వబడుచున్నది. కోర్సు 15–11–61 నుండి ప్రారంభము. దేశములో అన్ని రాష్ట్రములనుండి, నేపాల్ నుండికూడ ఈ కాలేజిలో తర్ఫీదగుచున్నారు. నేటికి 45మంది ప్యాస్ అయినారు. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి పంపండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం ఇ ఎ.ఎం ఐ.ఇ.
ప్రిన్సిపాల్,
సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్టణం





## జామ్-బక్

## పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

కాళ్లవాపులు, వ్రణములు, కురుపులు, కాలినపుండ్లు విషగాయములు, జామ్-బక్ గొప్ప చర్మ ఆయింట్మెంటుతో త్వరలో మానును. జామ్-బక్ చర్మంలోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో జంతు క్రొవ్వులు మానెలు లేవని గ్యారంటీ చేయబడినది.

Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్



ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరకును.
సి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి.

పోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ
86, సైనప్పనాయక వీధి, మద్రాసు-8


# వి వ శు వ

"అయితే......అయితే....." అన్నాడతను అయోమయంగా.

"చెప్పు"

"నువ్వీ విషయంలో నాకు సహాయం చేస్తావా సువర్చలా?"

"నన్ను అడిగిపెట్టమంటావా?"

"ఊఁ"

"నీకు భయమా?"

"ఛక్"

పకపక నవ్వింది సువర్చల. "పోనీగాని మరి మీ నాన్నగారు వగయిరాలు కట్నాలు కానుకలు కావాలంటారేమో? నువ్వు ఎమ్మెస్సీవాయను" అన్నది.

"ఆ దిగులేమీ అక్కర్లేదు. కులమూ, గోత్రమూ వున్న అమ్మాయి అయితే నేను ఎలా చేసుకున్నా వాళ్లకి అభ్యంతరంలేదు."

"అవి వున్నాయిలే!"

ఆ తరువాత ప్రసాదరావు కాసేపు సుశీలాదేవి తోటీ, రాంబాబుతోటీ 'హస్కు' కొట్టి ఇంటికి జేరుకున్నాడు. ఆ రాత్రంతా అతనికి అదే ఆలోచన. సువర్ణశలాకలా వుండే సరస్వతి అతనిలో నిండిపోయింది. ఆ గుండ్రని ముఖమూ, వర్చటి పెద్ద పులూ, కొనదేలిన నాసికా, గారికి అలనల్లన ఎగిరి నుదుటిపైవడే ఆ నట్టుకుచ్చుల్లాంటి శిరోజాలూ, అన్నింటికన్నా మించి, పరిశుద్ధమయిన గౌరవనీయమయిన మనసూ తనని కాబోతున్నాయి. ఆమె సదా ధరించే తెల్లటి చీరె, నల్లటి రవికా తన జీవితాన్ని వెలుగులో, కవిత్వంతో నింపేస్తాయి.

మరునాడు పొద్దున్న ప్రసాదరావు ఆఫీసుకి బయలుదేరబోతూండగా పోస్టుమాన్ ఉత్తరం తెచ్చి యిచ్చాడు. ప్రసాదరావు తండ్రి రాసిందది. "అవసరమయిన పనివుందిగనక వెంటనే బయలుదేరి రావలసిందని" దాని సారాంశం. ప్రసాదరావు నవ్వుకున్నాడు. ఈ పెద్దవాళ్ళకి ఒక వయసు రాంగానే చాదస్తం ఎక్కువవుతుంది. ఇంతాచేసి విజయవాడ వెళితే ఏ వెంకాయమ్మగారి అప్పలనరసమ్మనో చూసి రమ్మంటారు. అయినా తప్పించుకునేందుకు వీలులేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి కూడా. సరస్వతి సంగతి......

అలా అనుకుంటూనే ఆఫీసుకి జేరుకున్నాడు ప్రసాదరావు. ఆరోజు చాంద్రాయణం అవసరం లేదనీ, సేకరించబడినవాటి సంగతి చూడమనీ సెలవిచ్చాడు సూపర్నెంటు. ప్రసాదరావు తన కుర్చీలో కూలబడి ఆ లెక్కలు చూడసాగేడు.

రెండుగంటలు గడిచాయి. ఆఫీసు ప్యూను వచ్చి, మెల్లగా "మీకోసం ఎవరో వచ్చారు సార్" అన్నాడు వినయంగా. ప్రసాదరావు లేచి బయటికి వొచ్చాడు. బయట ఆరుఅడుగుల ఎత్తుగా, రీవిగా నిలబడివున్న వ్యక్తిని చూసి, ఆశ్చర్యానందాల్లో ఉక్కిరి బిక్కిరయిపోయాడు. అమాంతం కౌగిలించుకుని లాన్‌లోకి తీసుకువస్తూ, "ఏమిట్రా ఇలా అవతరించావు ఉరమని పిడుగల్లే?" అన్నాడు.

"రచయితలం కాదుటోయ్! ఉత్కంఠ అద్భుతకోసం మా ఆహారాలు" అన్నాడు మధుమూర్తి నవ్వుతూ.

"అయినా వచ్చేముందు ఉత్తరం రాయకూడదూ? నీ అదృష్టం బావుందిగనక ఆఫీసులో వున్నాను. లేకపోతే. . . ."

"వెళ్ళినచోటుకే వచ్చేవాణ్ని. భాగ్యనగరం మరీ అంత కొత్త కాదులే"

"బుద్ధి బుద్ధి! నీ సంగతి మర్చిపోయి వాదనలోకి దిగాను. క్షమన్ను" అన్నాడు ప్రసాదరావు కొంటెతనంగా.

ఆతరువాత కుశలప్రశ్నాదికాలూ వగయిరా ఒక అరగంటసేపు సాగినాయి. ఆ అరగంటలోనే మధుమూర్తి ఈ భాగ్యనగరం ఉద్యోగం చేయడానికి వచ్చానని చెప్పటంతో తుళ్ళిపడ్డాడు ప్రసాదరావు

"నువ్వు ......నువ్వు ఉద్యోగం చేస్తావా?"

"ఏం? తగనా?"

"అది కాదురా! అసలే కళా పిపాసివి. అందులో రచయితవి. పయిగా కాస్తో కూస్తో వెనకాల వున్నవాడివి. ఈ వూరువచ్చి ఉద్యోగం చేయాల్సి ఖర్మేం నీకు?"

"ఖర్మకాదురా భాయ్! అవసరం"

"అంటే?"

"కొంతకాలంపాటు ఎక్కడయినా ఉద్యోగం చేస్తేగాని విశాలదృక్పథం అలవడదనిపించింది. అవును భాయ్! ఎన్నాళ్ళని ఇంటో కూచుని కలగలుపు రచనలు చేస్తాను? చుట్టూవున్న రకరకాల మనుష్యుల్నీ, పరిసరాల్నీ చూస్తేతప్ప నిజాయితీగల రచనలు చేయలేననిపించింది. అదృష్టవశాత్తు ఈ ఊళ్ళో ఉద్యోగం వచ్చింది. వచ్చేశాను."

"విలాసంగా ఉద్యోగం చెయ్యడానికి వచ్చావన్నమాట?"

"అహా! తపస్సుచెయ్యడానికి వచ్చాను" అన్నాడు మధుమూర్తి వళ్ళుమండి.

'ఇంతలో ఆఫీసు ప్యూన్ వచ్చి అయ్యగారు పిలుస్తున్నారని చెప్పడంతో ప్రసాదరావు మిత్రుడ్ని కూచోమని లోపలకు వెళ్ళాడు. ఆఫీసరుగారు అతడిని చూడంగానే "షికార్లు కొడుతున్నావేమిటోయ్?" అన్నాడు.

"మిత్రుడు వచ్చాడు సార్! .....తరువాత మా నాన్నగారు ఉత్తరంకూడా రాశారు. ఓ వారం రోజులపాటు సెలవు కావాలి" అన్నా డతను జవాబుగా.

ఆఫీసరు సర్దుకుని, "చూడు ప్రసాదరావ్! నువ్వు ఉద్యోగంలోజేరి ఆరు నెలలు కాలేదు. ఇలా చీటికీ మాటికీ సెలవులంటే ఎలా? ఉద్యోగం ఇంకా పర్మినెంటు కూడా కాలేదు" అన్నాడు మందలింపుగా. ప్రసాదరావు తన సహజ ధోరణిలో "ఉద్యోగం ఏమిటిసార్! మన జీవితాలే పర్మినెంట్ కాదు" అన్నాడు నవ్వుతూ.

ఆఫీసరుకి అతని ధోరణి కొత్తకాదు. అంత అమాయకంగా నిష్కల్మషంగా మాట్లాడుతాడు కాబట్టే అతనంటే ఆయనకు చాలా యిష్టం. అందుకే నవ్వుకుని, "అంత అవసరమయితే వెళ్ళు" అని తన పనిలో మునిగిపోయాడు.

ప్రసాదరావు సెలవుచీటీ వ్రాసి యిచ్చి బయటకువొచ్చి వాహనం తీసుకుని మిత్రుడితో సహా రోడ్డుమీదికి వచ్చాడు. కాళ్ళు నెప్పులు పుట్టేంతొకా నడిచి, నోరు నెప్పిపుట్టిందాకా వాగాక హిమాయత్‌నగర్ వచ్చింది. మధుమూర్తి స్నానం చేయటానికి ఏర్పాట్లుచేసి, ప్రసాదరావు పడక కుర్చీలో మేనువాల్చాడు.

పది నిముషాల తరువాత ఈలవేసుకుంటూ వచ్చిన మధుమూర్తి మిత్రుడి గాఢ నిద్ర చూసి నవ్వుకుని తన సంచిలోంచి దుప్పటితీసి పరుచుకుని పడుకున్నాడు.

మెలకువ వచ్చేసరికి నాలుగు దాటింది.

నిద్రలో సీతమాషా అయిన శక్తి వుంది. ఎంతటి గంభీరమయిన విషయమయినా, ఎంతటి సంతోష కరమయిన సంగతి అయినా నిద్రపోయి లేచిన మనిషిమీద తన ప్రభావం కోల్పోతుంది. అంతే గాక, మరో విషయం పాదుకునేలా చేస్తుంది.

ప్రసాదరావుసంగతి అంతే అయింది. అతనికి మధుమూర్తి అంటే అనురాగమే కాక గౌరవం కూడా. అతడు రచయిత. అందులో స్త్రీ పాత్రలు అద్భుతంగా, అతి సహజంగా పోషిస్తాడని పేరు తెచ్చుకున్నవాడు. గనుక అతనికి స్త్రీలసంగతి బాగా తెలిసివుండాలి. తనజీవితంలోకి ప్రవేశించి తన మనసుతో చెలగాటం ఆడుతూన్న ఆ స్త్రీ సంగతి ఇతన్నడిగి తెలుసుకుంటే?.......

ఇద్దరూ స్నానాదికాలు ముగించి రోడ్‌మీదికి వచ్చారు. దోవలో ప్రసాదరావు అన్నాడు : "రాత్రికి ఊరు వెళుతున్నాను భాయ్!" అని.

"చంపావు! తోచక చచ్చిపోవాల్సిందే?"

ప్రసాదరావుకి చటుక్కున ఓ ఊహ తట్టింది. "నీకు చాలా విచిత్రమయిన ఒక వ్యక్తిని పరిచయం చేసి వెళతానులే" అన్నాడు.

"ఎవరా వ్యక్తి?"

"ఒక స్త్రీ"

"ఎవరూ?"

"అంత ఆశ్చర్యపో నవసరంలేదు. ఆమె పేరు సరస్వతి. బాగా పరిచయుస్తురాలు."

"ఎక్కడుంటుంది?"

"సుల్తాన్‌బజారు! మా సూర్యారావుగారి కొడుక్కి ట్యూషన్ చెబుతుంది"

"ఏమీ టావిడ ప్రత్యేకత?"

"చాలా క్లిష్టమయిన వ్యక్తి. పొరపాటును వెంటనే ఖండిస్తుంది. అయితే ఆ తరువాత ఆ సంగతి గుర్తుంచుకోదు. ఎంత నవ్వుతూ మాట్లాడినా హృదయం విప్పి చెప్పదు ఏ విషయమూ. స్నేహమేగాని ఆత్మీయత కోరదు. కోర నివ్వదు"

"అయితే ఆమెను చూడవలసిందే"

"తప్పకుండా. ఆవిడకి నీ పుస్తకాలంటే ప్రాణం కూడా."

టాజ్‌లో కాఫీ తాగి బయటకు వొచ్చాక, "ఆమె ఎలాంటిదో నే వచ్చేలోగా కనిపెట్టి చెప్పాలి" అన్నాడు ప్రసాదరావు.

"ముందు పరిచయం కానివ్వవోయ్ భగవాన్లూ"

ఇద్దరూ సరస్వతి యిల్లు జేరారు. ఆమె వాటా తలుపు వారగా వేసివుంది. ప్రసాదరావు తలుపు తట్టాడు. "ఎవరూ?" అన్న పిలుపూ, సరస్వతి రాకా క్షణాల తేడాలో జరిగాయి వారిద్దర్నీ చూసి, "రండి, రండి" అన్నది సరస్వతి.

కూచున్నాక, "ఇవాళ ఆఫీసుకు వెళ్ళలేదా?" అన్నాడు ప్రసాదరావు.

"వెళ్ళానే? ఏం?"

"తొందరగానే వొచ్చారే?"

"మామూలు వేళే"

ప్రసాదరావు మరేదో అనబోతుండగా బయటి నుంచి యజమానురాలికేక వినిపించింది. "ఇప్పుడే వొస్తాను" అంటూ బయటికి వెళ్ళింది సరస్వతి.

"చూశావుగా?" అన్నాడు ప్రసాదరావు.

"చూశాను.....అవునుగాని ఈ ఇంట్లో ఉండటానికి గదులేమయినా దొరుకుతాయా?" అన్నాడు మధుమూర్తి.

"ఎందుకు?"


# సరికొత్త శీర్షిక

# 63వ పేజీలో


"తీసుకుంటాను"

"నా రూములో వుండటం నామోషీయా?"

"ఏడవకురా! నా సంగతినీకు తెలుసుగదా? వొంటికంటి రామలింగంగాడ్ని. మీరూమా వో చిన్నఫైబు మార్కెట్! అయినా అన్ని వేలమంది వుంటారేంరా ఆ కొంపలో?"

"నా రూములో కాదుగా?"

"అయినానూ! ఆ జనతా హవుస్‌లో ఏకాంతమూ, నిశ్శబ్దమూ వుండవురా భాయ్!"

"సరే నీ యిష్టం!" అన్నాడు ప్రసాదరావు.

సరస్వతి లోపలికి వచ్చింది. తనను రెప్ప వేయకుండా చూస్తున్న ప్రసాదరావు మిత్రుడ్ని క్రీగంట గమనిస్తూ, "ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" అన్నది. ప్రసాదరావు ఆలస్యం చెయ్యకుండా, "వాడికి రూము కావాలిట" అన్నాడు.

"ఏమండీ?" అన్నది సరస్వతి ప్రశ్నార్థకంగా,

"అవునండి" అన్నాడు మధుమూర్తి.

"అయితే ఒక పని చెయ్యండి. ఒకటో రెండో రోజులు ప్రసాదరావుగారి రూములో సర్దుకోండి. ఈలోగా ఆ ఎదురుభాగం ఖాళీ అవుతుంది. చేరుదురు గాని"

"అంతకన్నానా?"

ఒక్కక్షణం మవునంగా గడిచింది.

"ట్యూషన్‌వేళ మార్చుకున్నార్టగా?"

"అవునండీ! సాయంత్రాలుపూట కాస్త చల్లగాలి పీల్చుకోకుండా చదువు చెప్పాల్సి రావటం విసుగనిపించింది"

"బావుంది"

"అది సరేగానీండి. . . . మీ మిత్రుల్ని పరిచయం చెయ్యలేదే?"

ప్రసాదరావు నాలిక కొరుక్కుని, నవ్వి, "ఇతనా? ఎవరో చెప్పుకోండి?" అన్నాడు.

"ఇది మరీ బావుంది" అన్నది సరస్వతి నవ్వుతూ.

"అయితే కానుకోండి! ఇతను నా ఆప్తమిత్రుడూ మీ అభిమానరచయితా అయిన మిస్టర్ కె. మధుమూర్తి......అదీ సంగతి"

"నమస్కారమండీ"

"నమస్కారం."

ఆసమయాన సరస్వతి కళ్ళలోకి ప్రవేశించిన మెరుపు పసిగట్టాడు ప్రసాదరావు. అతనికి నవ్వొచ్చింది. అంతేమరి! తమ మానసంలో ఉన్నతులుగా, గౌరవనీయులుగా నిలుపుకున్న వ్యక్తులు సాక్షాత్కరిస్తే ఆ మనసు ఆనందంతో ఉబ్బిపోతుంది. ఆ ఆనందంలో గర్వమూ, ఆర్ద్రతాకూడా కలిసి వుంటాయి.

ఆతరువాత ఒక అరగంటసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నాక ఇంటికి బయలుదేరారు ప్రసాదరావు, మధుమూర్తి. సరస్వతితోకూడా చెప్పాడు ప్రసాదరావు తాను విజయవాడ వెళ్తున్నానని. "విష్ యు లక్" అన్న దామె నవ్వుతూ.

మిత్రు లిద్దరూ నమస్కారంచేసి రోడ్డుమీదికి వొచ్చారు. భోజనం హోటల్లో ముగించుకుని ప్రయాణానికి—ప్రసాదరావుకి— అవసరమయిన బట్టలూ అవీ తీసుకుని స్టేషనుకి వచ్చారు. రైలు రెడీగావుంది. ఎక్కి కూచున్నాక, "అయితే నువ్వు నా రూమ్‌లో వుండవన్నమాటేగా?" అన్నాడు ప్రసాదరావు. అప్పటికి గ్రహించాడు మధుమూర్తి తాను వేరే వుంటాననటం అతనికి నచ్చలేదనీ, అందుకనే ఇందాకటినుంచీ మవునంగా వున్నాడనీ. "దాన్ని గురించే ఆలోచించకురాభాయ్! హాయిగా వెళ్ళిరా! ఎక్కడున్నా మన మనసులు ఐకటేగా? అంటూండగా రైలు కూతవేసింది.

"ఉంటాను" అన్నాడు మధుమూర్తి మిత్రుడి భుజంమీద చరిచి.

"అలాగే!. . . . .నేను చెప్పిన సంగతి మర్చిపోవుగా?"

"ఊహు"

రైలు కదిలింది. ప్రసాదరావు మిత్రుడు కనపడినంతవరకూ ప్లాట్‌ఫారం మీదకు చూసి, ఆ తరువాత లోపలికి తిరిగాడు. అప్రయత్నంగా నిట్టూర్చాడు. (సశేషం)